నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
# యాదాద్రి భువనగిరి
గురువారం 9 నవంబర్ 2023 THURSDAY, NOVEMBER 9, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12

# మరింత అభివృద్ధికి మరో చాన్స్ ఇవ్వండి

రూ.5వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి



రాజాపేట మండలం రఘునాథపురంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

2లో..

**సీఎం కేసీఆర్ నాయకత్వమే ప్రజలకు శ్రీరామరక్ష**

**కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు**

**రాజాపేటలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రచారం**

ఆలేరు నియోజకవర్గాన్ని 5 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని, మరింత ప్రగతికి మరో అవకాశం ఇవ్వండని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కోరారు. రాజాపేట మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్యారంటీలేని కాంగ్రెస్ నాయకులు గ్యారంటీ పథకాలు అందిస్తామన్నా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారన్నారు. సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని, బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు.

*– రాజాపేట, నవంబర్ 8*

# బీఆర్ఎస్‌లో చేరికలు

3లో..

**ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో చేరిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాహుల్‌గౌడ్**



కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గోద రాహుల్‌గౌడ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, చిత్రంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొన సాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గోద రాహుల్‌గౌడ్ తన అనుచరులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. అలాగే వలిగొండ మాజీ జడ్పీటీసీ కుసంగి రాములుతోపాటు భువనగిరి పట్టణానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

*– భువనగిరి అర్బన్/వలిగొండ, నవంబర్ 8*

# బీఆర్ఎస్ వెంటే ఉద్దండులు

## జిల్లాలో మారిన రాజకీయ ముఖచిత్రం




IIIలో..

**బీఆర్ఎస్ పార్టీలోనే మాజీ ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన నేతలు**

**అంతా ఏకతాటి పైకి రావడంతో తిరుగులేని శక్తిగా గులాబీ దళం**

**భువనగిరిలో ఉమామాధవరెడ్డి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జిట్టా బాల కృష్ణారెడ్డి**

**ఆలేరులో బూడిద భిక్షమయ్యగౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డి**

**ఏకాకిగా మారిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు**

**'హస్తం'లో సొంత పార్టీలోనే నేతల సహాయ నిరాకరణ**

**బీఆర్ఎస్ గెలుపు నల్లేరు మీద నడకే..**

**50వేల మెజారిటీ లక్ష్యంగా గులాబీ పార్టీ కసరత్తు**

జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ జోరు మీద ఉన్నది. ప్రతిపక్షాలకు అందనంత దూరంగా దూసుకెళ్తున్నది. మాజీ ఎమ్మెల్యేలు, పోయిన సారి పోటీ చేసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యేలతో ఉద్దండుల పార్టీగా మారింది. మాజీ ఎమ్మెల్యేలు బూడిద భిక్షమయ్యగౌడ్, ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు జిట్టా బాల కృష్ణారెడ్డి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, కల్లూరి రామచంద్రారెడ్డి ఏకతాటిపైకి వచ్చి కారు పార్టీని జెట్ స్పీడ్‌తో నడిపిస్తున్నారు. దాంతో కాంగ్రెస్ పార్టీ ఏకాకిగా మారిపోయింది. సరైన నాయకత్వం లేక కుదేలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు, భువనగిరిలో 50వేల మెజారిటీ లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం చేసింది. నాటి మిత్రులు, శత్రువులు జత కలవడంతో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)*

# నేడు బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లు

- పార్టీ శ్రేణులతో కలిసి నామినేషన్లకు సన్నద్ధం
- సీఎం కేసీఆర్ సభలున్న చోట సాదాసీదాగా..
- సూర్యాపేటలో దాఖలు చేయనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, భువనగిరిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- ఆలేరులో రేపు నామినేషన్‌కు సునీత సన్నాహకాలు
- రేపు ఆఖరు తేదీ.. మిగతా పార్టీల అభ్యర్థులు సైతం సిద్ధం

IIIలో..

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కీలక దశకు చేరుకున్నది. ఈ నెల 3న మొదలైన నామినేషన్ల స్వీకరణ 10వ తేదీన ముగియనున్నది. దాంతో ఇవ్వాళ, రేపు పెద్దఎత్తున నామినేషన్లు దాఖలు కానున్నాయి. ఇక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులంతా గురువారం నామినేషన్లు వేసేందుకు సిద్ధమయ్యారు. సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, భువనగిరిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్నారు. ఇక ఇతర అభ్యర్థులంతా ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్ల దాఖలుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నల్లగొండ, నకిరేకల్, నాగార్జునసాగర్‌లో సీఎం సభలు ఉన్న నేపథ్యంలో సాదాసీదాగా, మిగతా చోట్ల ర్యాలీలతో నామినేషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. రేపు ఆలేరులో ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారు. ఇవ్వాళ, రేపు మాత్రమే గడువు ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ, ఇతర అభ్యర్థులు సైతం ఈ రెండు రోజుల్లో నామినేషన్లకు సిద్ధమవుతున్నారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)/భువనగిరి కలెక్టరేట్*